RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:17 ISSUE:365 SATURDAY ,MAY 2,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :17 సంచిక :365 శనివారం, 2 , మే 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
## మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. - మిగతా2లో



## కవిత భయంతో మేల్కొన్న కెసిఆర్
## పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కవిత భయం వల్లే కేసీఆర్ బయటకు వస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్‌ఎస్) అధ్యక్షురాలు కవితకు మహేశ్ గౌడ్ థాంక్స్ చెప్పారు. కవిత వల్లే మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మేల్కొంటున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవుపలికారు. కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తే కేసీఆర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. హైడ్రా వల్ల బీఆర్‌ఎస్ నాయకులకు ఇబ్బంది కలుగుతోందన్నారు.


- మిగతా2లో

## ముంబైలో డ్రగ్స్ ముఠా అరెస్ట్
## హోంమంత్రి అమిత్ షా వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ముంబయిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఆ ముఠా నుంచి రూ.1,745 కోట్ల విలువైన కొకైన్‌ను ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మాదక ద్రవ్యాల రవాణాకు పాల్పడే ముఠాలను అణచివేయాలని నిర్ణయించుకున్నట్లు అమిత్‌షా తెలిపారు.

- మిగతా2లో



## గ్యాస్ ధరల పెంపు..
## ఎలక్షన్ బిల్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు రూ.993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. - మిగతా2లో



## పవన్ ఖేరాకు సుప్రీంలో ఊరట



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్యపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ క్రమంలో ఖేరాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు- మిగతా2లో

## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి పై భారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ - మిగతా2లో



## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాయిల శ్రమను - మిగతా2లో



## స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు టెండర్లపై బీఆర్‌ఎస్ నేత మాజీ, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల వేళ తాను ప్రస్తావించిన హ్యామ్ రోడ్ల స్కామ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వచ్చాయని ఆరోపించారు. ఆర్ అండ్ బీ శాఖలో రూ.11 వేల - మిగతా2లో

## ఉపాధి కూలీలతో కలసి
## పని చేసిన సీతక్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి - మిగతా2లో



## మెడికల్ సీట్ల పేరుతో
## నయా దందా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. వైద్య విద్యపై ఉన్న అపారమైన క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకోవాలని కొందరు మోసగాళ్లు, దళారులు ప్రయత్నిస్తున్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్త వహించాలని - మిగతా2లో



## కవిత భయంతో మేల్కొన్న కెసిఆర్

-మొదటిపేజీ తరువాయి

కవిత భయం వల్లే కేసీఆర్ బయటకు వస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవితకు మహేశ్ గౌడ్ థాంక్స్ చెప్పారు. కవిత వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేల్కొంటున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవుపలికారు. కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తే కేసీఆర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. హైడ్రా వల్ల బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. సిటీ చుట్టూ ఉన్న చెరువులను ఆ పార్టీ నేతలే కబ్జా చేశారని ఆరోపించారు. గులాబీ పార్టీ నేతలు ఎందుకు సభలు పెడుతున్నారని పీసీసీ చీఫ్ నిలదీశారు. తాము చేసిన డిక్లరేషన్లు అమలు చేస్తున్నామని.. త్వరలోనే పదవుల భర్తీ ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల క్రితం పదవుల భర్తీపై చర్చించినట్లు తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ముంబైలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

ముంబయిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఆ ముఠా నుంచి రూ. 1,745 కోట్ల విలువైన కొకైన్‌ను ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే ముఠాలను అణచివేయాలని నిర్ణయించుకున్నట్లు అమిత్‌షా తెలిపారు. ఇందులో భాగంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా పై ఉక్కుపాదం మోపిందన్నారు. ముంబయిలో రూ. 1,745 కోట్ల విలువైన 349 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఒక చిన్న సరకును గుర్తించి దానినుంచి ఒక భారీ నెట్‌వర్క్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ విజయానికి గాను ఎన్‌సీబీ బృందాన్ని ఆయన అభినందించారు. కాగా అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు సలీమ్ డోలాను ఇటీవల తుర్కియే నుంచి భారత్‌కు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

## ఉపాధి కూలీలతో కలసి పనిచేసిన సీతక్క

-మొదటిపేజీ తరువాయి

మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు తిరిగి వెళ్లాలని కూలీలకు మంత్రి సీతక్క సూచించారు.

## స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు టెండర్లపై బీఆర్ఎస్ నేత మాజీ, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల వేళ తాను ప్రస్తావించిన హ్యామ్ రోడ్ల స్కామ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వచ్చాయని ఆరోపించారు. ఆర్ అండ్ బీ శాఖలో రూ. 11 వేల కోట్ల టెండర్లకు దాదాపు రూ.15 వేల కోట్ల వరకు వ్యయం పెరిగిందని, పంచాయతీ రాజ్ శాఖలో రూ.6 వేల కోట్ల టెండర్లు రూ.8 వేల కోట్లకు చేరుతున్నాయని విమర్శించారు. ఈ రెండు శాఖల్లో కలిపి వేల కోట్ల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. జాతీయ రహదారుల టెండర్లు తగ్గింపుతో జరిగితే.. రాష్ట్ర రహదారుల టెండర్లు మాత్రం ఎక్సెస్‌కు వెళ్తున్నాయని మండిపడ్డారు. టెండర్లలో 40 శాతం రాష్ట్ర ఖజానా నుంచి వెళ్తే మిగిలిన 60 శాతం కాంట్రాక్టర్లు బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చు కుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రుణాలను 15 సంవత్సరాల పాటు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అయితే, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సావరిన్ గ్యారెంటీ ఇస్తోందని, దీని భారం చివరకు ప్రజలపైనే పడుతుందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 5 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ టెండర్లు లేవని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## మెడికల్ సీట్ల పేరుతో నయా దందా

-మొదటిపేజీ తరువాయి

'మీ పిల్లలను డాక్టర్లుగా చూడాలనే ఆశతో మోసగాళ్ల మాయమాటల ఉచ్చులో పడకండి' సీపీ సజ్జనార్ విన్నవించారు.'మీ పిల్లలు నీట్‌లో తక్కువ మార్కులు సాధించినా, మేనేజ్‌మెంట్ కోటాలో చాలా తక్కువ ధరకే ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని లేదా ఫిలిప్పీన్స్, కిర్గిజ్‌స్థాన్, కజకిస్థాన్, జార్జియా, చైనా, అర్మేనియా, కరేబియన్ దేశాల్లో అతి తక్కువ ఖర్చుతో వైద్య విద్య పూర్తి చేయవచ్చని ఆకర్షణీయంగా చెప్పి మోసం చేసే ఏజెంట్ల మాటలు నమ్మవద్దు' అని హెచ్చరించారు.గతంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి ముఠాలు అనేక మంది తల్లిదండ్రులను మోసం చేశాయని సీపీ గుర్తుచేశారు. ఎందరో తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోగా, విద్యార్థులు విలువైన సంవత్సరాన్ని కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. విదేశీ వైద్య కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలనుకుంటే.. ఆ కాలేజీకి భారత ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ గుర్తింపు ఉందో లేదో అధికారిక వెబ్‌సైట్‌లో తప్పకుండా పరిశీలించాలని.. లేదా స్వయంగా అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని సూచించారు. అడ్మిషన్ల పేరుతో దళారుల చేతికి నగదు రూపంలో లక్షల రూపాయలు ఇవ్వొద్దని సజ్జనార్ తెలిపారు. ఏ ఫీజులు చెల్లించాల్సి వచ్చినా నేరుగా సంబంధిత యూనివర్సిటీ, కాలేజీ బ్యాంక్ ఖాతాకే చెల్లించాలన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి సాధించిన ఫలితాలను, భవిష్యత్తు కలలను ఈ నకిలీ ఏజెంట్ల చేతుల్లో పెట్టి ఆందోళనకు గురికావద్దని సూచించారు.

# ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాల పై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామని అన్నారు. ఆర్టీసీపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ మంత్రులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్‌లలో కొత్తబస్సులు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. 7 లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

# గ్యాస్ ధరల పెంపు..ఎలక్షన్ బిల్లు

-మొదటిపేజీ తరువాయి

దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు రూ. 993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ. 1380ల మేర ధర పెరిగిందని అన్నారు. కేవలం మూడు నెలల్లోనే ధర 81 శాతం మేర పెరిగిందని వివరించారు. ఎన్నికల తరువాత ఇలా జరుగుతుందని తాను ముందే చెప్పానని గుర్తు చేశారు. 'టీ స్టాల్స్, ధాబాలు, బేకరీ, స్వీట్ షాపులు.. ఇలా అందరిపైనా భారం పెరిగింది. చివరకు మీ ఆహార ఖర్చులపైనా ప్రభావం పడుతుంది. మొదట ఎల్‌పీజీ గ్యాస్ వంతు.. ఆ తరువాత పెట్రోల్-డీజిల్ ధరల వంతు వస్తుంది' అని అన్నారు. ఎన్నికలు ముగిశాక దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ మంగళవారం పేర్కొన్నారు. 'అలర్ట్‌గా ఉండండి.. ఎన్నికల వల్ల కలిగిన ఉపశమనం ఇక ముగిసినట్టే. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను దండుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి ధరాభారాన్ని ప్రజలపై పెడుతుంది' అని రాహుల్ అప్పట్లో విమర్శించారు

# పవన్ ఖేరాకు సుప్రీంలో ఊరట

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్యపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ క్రమంలో ఖేరాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు పాస్‌పోర్టులు, విదేశాల్లో ఆస్తులు ఉన్నాయంటూ ఖేరా చేసిన ఆరోపణలపై ఆమె ఫిర్యాదు మేరకు గువాహటిలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా చేసిన అభ్యర్థనను గువాహటి హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు పోలీసుల ముందు హాజరుకావాలని పవన్‌ఖేరాను న్యాయస్థానం ఆదేశించింది. సాక్ష్యాలు తారుమారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని పేర్కొంది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని కూడా స్పష్టం చేసింది. ఇక, విచారణ సమయంలో అవసరమని భావిస్తే.. అదనపు షరతులు విధించే స్వేచ్ఛ ట్రయల్ కోర్టుకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి పై భారం

-మొదటిపేజీ తరువాయి

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను రూ. 993లకు అంటే సుమారు వెయ్యి రూపాయలకు పెంచడం దుర్మార్గమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కసారిగా 30 నుంచి 35 శాతం పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లతో సహా చిన్నచిన్న వీధి వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం పడనుందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసి 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడిందని మంత్రి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, కమర్షియల్ గ్యాస్ ధరను పెంచుతూ మోదీ సర్కార్ ఈరోజు ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ. 993 పెంచింది. దీంతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో 19 కేజీల సిలిండర్ ధర రూ. 3071.50కి చేరింది. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ ప్రభుత్వం యథావిధిగా ధరలు పెంచేసిందని ఆగ్రహిస్తున్నాయి. సామాన్యుడి నడ్డి విరిచేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాయిాల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ. 993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ. 1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ. 3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# సమ సమాజ నిర్మాణమే కార్మిక వర్గ లక్ష్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి, మే 01,తెలంగాణ పత్రిక.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు శంషాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమంలో పర్వతాలు పాల్గొని జండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు. ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు. రాల్లగూడ రోడ్డు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నేపు ప్రభు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మేడే కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల పార్టీ కార్యదర్శి నర్రగిరి ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు నరేష్ నాయక్ శీను రాజేందర్ గౌడ్ రైతు సంఘం నాయకుడు బద్దం శివారెడ్డి చారి కార్మికులు పాల్గొన్నారు.



# కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మే డే సంబరాలు






**-కార్మికులే దేశ అభివృద్ధికి వెన్నెముక: కట్ల చంద్రశేఖర్ రెడ్డి**

**-కార్మిక హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 01,(తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్మికుల కష్టానికి గౌరవ సూచకంగా జెండా ఆవిష్కరణ చేసి, కార్మిక నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికులే వెన్నెముక అని అన్నారు. ప్రతి రంగంలోనూ కార్మికుల శ్రమ, త్యాగం వల్లే సమాజం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. మే డే అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా కార్మికుల హక్కుల సాధనకు గుర్తుగా నిలిచే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు రవీందర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ తహేర్ హుస్సేన్,అయాజ్ ఖాన్, నర్సింహ, ఇస్మాయిల్,నర్సింగ్ రావు,హరి కిషన్, సౌందర్య రాజన్, శ్రీహరి, చంద్రమౌళి, మధు, ఖాజా,భారత్, కార్మిక సంఘ ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. చందానగర్ ప్రాంతం మొత్తం మే డే సందేశాలతో మార్మోగింది.

# యుద్ధోన్మాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలి

**-సిఐటియు హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్..**

వీణవంక ప్రతినిధి, మే 1 ( తెలంగాణ పత్రిక).




140 వ మే - డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో వీణవంక మండల ఎల్బాక గ్రామంలో మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... హద్దులు లేని శ్రమ దోపిడీలో నలిగిన జీవితాలు.. చికాగో వీధుల్లో హక్కుల పతాకాలై కవాతు చేశాయి. హే మార్కెట్ సాక్షిగా 8 గంటల పనిని నెత్తుటితో లిఖించబడ్డాయన్నారు. ”మేం బానిసలం కాదు” అంటూ పెట్టుబడి గుండెల్లో గునపాలు దించాయని, ఆ రణనినాదం ఆ ఒక్క రోజుకే పరిమితం కాలేదు. హే మార్కెట్ ఘటన అక్కడితో ముగియలేదు. అక్కడే మొదలైంది అన్నారు. కాలాన్ని దాటి, ఖండాలను దాటి విశ్వమంతటికీ ప్రవహించింది. కార్మికోద్యమ ప్రస్థానంలో కాంతిరేఖగా వెలిగిందన్నారు. ఎనిమిది గంటల పనివిధానం ప్రపంచ కార్మిక వర్గం సాధించిన ప్రాథమిక హక్కుగా స్థిరపడింది. వేతనాలకు చట్టబద్ధత వచ్చింది. ఇవి ఎవరో ఇచ్చిన వరాలు కావు. పోరాడి సాధించుకున్న విజయాలన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో అమెరికన్ యుద్ధోన్మాదానికి, బిజెపి మతోన్మాదానికి, నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలన్నారు. బిజెపి పాలకులు అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోతున్న కారణంగా నేడు దేశంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులు, అనేక బారాలు మోయవలసి వస్తుందన్నారు. ఇజ్రాయిల్ తో, అమెరికన్ సామ్రాజ్యవాదంతో అంటకాగుతుంది. అమెరికా ఆడమన్నట్లు ఆడుతుంది. రష్యాతో ఆయిల్ కొనుగోలు చేయవద్దంటే కొనుగోలు చేయడం మానేసింది. ఇప్పుడు మళ్ళీ కొనాలంటే తల ఆడిస్తుంది. మన ప్రభుత్వం ఏం చేయాలో, ఎక్కడ సంతకం పెట్టాలో, ఎక్కడ పెట్టకూడదో వాషింగ్టన్ నుంచి ప్రకటనలు వెలబడుతున్నాయని అన్నారు. మనదేశంలో మతోన్మాదం ఒక రాజకీయ వ్యూహం. రామజన్మభూమి, గోరక్షణ వంటివి బీజేపీని అందలమెక్కించాయని మనకు తెలుసు. దౌలత్‌ఖాన్, సిద్ధిహిలాల్, నూర్‌బేగ్, ఇబ్రహీమ్‌ఖాన్, సుల్తాన్‌ఖాన్ వంటి ఎందరో ముస్లిం సైన్యాధ్యక్షుల్ని, నౌకాదళాధిపతుల్ని నియమించుకున్న శివాజీని ముస్లిం వ్యతిరేకంగా చిత్రించడం వంటివి గత 80 ఏండ్లకిపైగా సాగుతోంది. కొన్ని మతాల్ని లక్ష్యంగా పెట్టుకుని, కొన్ని సింబల్స్ ఎంపిక చేసుకుని హిందూత్వ శక్తులు మన దేశంలో పెరిగాయి. ధరలుఆకాశాన్నంటుతున్నాయి. నిరుద్యోగం పైపైకే పోతోంది. దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులే బిజెపి ఆర్థిక విధానాలవల్ల, మిగతా అన్ని మతాలతోపాటు చితికిపోతున్నారని అన్నారు. ఉపాధి కొత్త రూపాలు దాల్చింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం, గిగ్ ఎకానమీ వచ్చిందన్నారు. ఐటీ కారిడార్లు, విస్తరించిన నగరాలు వెలిగిపోతున్నాయి. అదే వెలుగుల కింద కార్మికుల జీవితం చీకట్లో మగ్గుతోందన్నారు. అందరికీ పని లేదు. ఉన్న ఉపాధికి భద్రత లేదు. బీమా లేదు. రేపటికి ధీమా లేదన్నారు. రేపటి భవిష్యత్తు కోసం కార్మిక వర్గం ఇతర శ్రామిక వర్గాలను కలుపుకొని ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ కమిటీ గ్రామ పెద్దలు బండి ఐలయ్య, మాడ రమణారెడ్డి, నల్లగోని రాజారాం, కళ్లెపు సురేందర్ రెడ్డి, ఎల్లవేణి కుమార్, పోల్ వినయ్,ఫీల్డ్ అసిస్టెంట్ సదయ్య, మడికొండ ఎల్లయ్య,చింతల సాగర్ రెడ్డి, హమాలి కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు తదితరులకు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఘనంగా మేడే వేడుకలు



రాజేంద్రనగర్ ప్రతినిధి, మీ 01 తెలంగాణ పత్రిక.

141 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆధ్వర్యంలో సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ ఆఫీస్ ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి పాల్గొని జండా ఆవిష్కరించారు . కార్యక్రమంలో శంషాబాద్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటిసి మండల కార్యదర్శి జిలకర రాజు, బి ఓ సి మండల కార్యదర్శి నరేష్ నాయక్ రైతు సంఘం నాయకులు శివారెడ్డి, శ్రీను, టి శ్రీనివాస్ చారి, దేవేందర్ నాయక్, హరి నాయక్, శ్రీకాంత్ నాయక్, కాశయ్య, లోకేష్ నాయక్, సతీష్ ముదిరాజ్ లింగం యాదవ్, మల్లేష్ చిరంజీవి కార్మికులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ పంపిణీ



భిక్కనూరు మే 01 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వివిధ గ్రామాలలో డాక్టర్ యేమీమ ఆధ్వర్యంలో 99 ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇస్సన్నపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు,అనంతరం డాక్టర్ యేమీమ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు, ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా ఇంటి ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని,నీటి కుండీలను శుభ్రంగా ఉంచుకోవాలని దాని వలన దోమ పుట్టకుండా ఉంటుందని కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలని ఈసందర్భంగా తెలిపారు,ఈక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాములు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుమేధ, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ,ఆరోగ్య సిబ్బంది సతీష్ ,ఏ.ఎన్.ఎం యశోద,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

**-సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్**

కోటగిరి తెలంగాణ పత్రిక మే 1.



కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో 141వ. మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటగిరి బస్టాండ్ అవరనలో సిపిఐ పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధు హాజరైనా రు .కోటగిరి గ్రామ సర్పంచ్ కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్మికులు ఒక్కరినొకరు స్వీట్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు పాల్గొనడం జరిగింది. ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలతో మారు మోగిపోయింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ..... ముందుగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలపడం జరిగింది. 11 సంవత్సరాలు బిజెపి పాలనలో వ్యాపారులు కార్పొరేటర్లు పెట్టుబడిదారులు ప్రభుత్వం ఏర్పడింది బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి వర్కర్స్ యూనియన్ ఎలక్ట్రికల్ ప్లంబర్ హమాలి ఉపాధి హామీ కార్మికులు ఏఐటీయూసీ సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ ప్రసాద్ రాజు సాకలి రాజు నీలి శంకర్ శేఖర్ వార్డ్ నెంబర్ గూడుమియా అన్వర్ దత్తు గుడాల రాములు శివరాజ్ కప్ప హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు




తెలంగాణ పత్రిక దమ్మపేట మే 1

దమ్మపేట కార్మిక సంఘం తమ శక్తిని సాటి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది శ్రామికులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన మేడే ను మండలంలో అన్ని కార్మిక రంగాల్లో వాడల్లో జెండాలు ఎగరేసి కార్మిక హక్కుల కోసం అసువులు బాసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. బుధవారం సిఐటియు మండల కమిటీ సమావేశం కవులూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆనాడు అధిక పని గంటలు వద్దని శ్రమ కు తగ్గ ప్రతిఫలం కావాలని కార్మిక వర్గం అత్యంత చైతన్యంతో ఐక్యమయ్యారని ఇది సహించలేని దోపిడి వర్గం శ్రామికులపై క్రూరమైన దాడి జరిపి కార్మికులను నాయకత్వాన్ని ఉక్కు పాదంతో అనచివేశారు అని అన్నారు. రక్తం చిందించి సాధించుకున్న పనిగంటలు కార్మిక హక్కులు చట్టాలను నేడు పాలకవర్గాలు పారిశ్రామికవేత్తలకు కార్మిక వర్గాన్ని బలిపెడుతుందని, ఈ మేడే స్ఫూర్తితో శ్రామిక వర్గం హక్కులను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , ఆదినారాయణ పద్మ బాబు నాగు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఇందిరమ్మ గృహప్రవేశం ఘనంగా



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 01,తెలంగాణ పత్రిక

చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం స్థంభంపల్లి అనుబంధ గ్రామమైన చంద్రగిరిలో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించిన నూతన గృహానికి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలు సంద్రగిరి లావణ్య -- అంబేద్కర్ కుటుంబం కొత్త ఇంటిలో అడుగుపెట్టగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య గృహప్రవేశం కార్యక్రమం సాఫల్యంగా ముగిసింది.

## కోదురుపాకలో మూడు దేవాలయాల ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా

- మే 2 నుంచి 4 వరకు వైభవంగా బ్రహ్మోత్సవాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 01,తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా కోదురుపాక గ్రామంలో మూడు దేవాలయాల ప్రతిష్ఠ మహోత్సవం మే 2, 3, 4 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ తెలిపారు. ఈ మహోత్సవాన్ని గ్రామ ప్రజల సహకారంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరపడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు, అర్చనలు నిర్వహించబడతాయి. భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే విధంగా వివిధ ధార్మిక కార్యక్రమాలు, హారతులు, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామ ప్రజలందరూ, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ పుణ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ ఆహ్వానం పలికారు. ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తుందని, భక్తులందరికీ శాంతి, సౌఖ్యాలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. మహోత్సవం విజయవంతం కోసం గ్రామంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి






-మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి
-బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
-నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగిన "మేడే" ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...

-నర్సంపేట మే 01 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో మున్సిపల్, రిక్షా, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్స్ ,ఆటో కార్మికులు ,ఆల్ షాప్ గుమస్తాలు ,మెడికల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు బి ఆర్ టి యు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకొని మేడే జెండాలు ఎగరవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..మే డే సందర్భంగా కార్మిక లోకానికి బీఆర్ఎస్ , బి ఆర్ టి యు తరఫున శుభాకాంక్షలు. తెలిపారు...పోరాట దృక్పథంతో ఎదిరించేటువంటి ఆలోచనతో మరోసారి పోరాటం చేయాల్సినటువంటి అవసరం ఉందిని తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గానికి నష్టం జరిగే విధంగా 8 గంటల పని విధానానికి స్వస్తి పలుకుతూ 12 గంటల పని విధానం అమలులో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సర్కులర్ తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం పాపిస్టు ప్రభుత్వం కార్మిక హక్కుల సాధించినటువంటి తర్వాత కార్మికులకు ర క్షణ లేకుండా కార్మికులకు రక్షణ కల్పించినటువంటి కార్మిక చట్టాలను అనిచి వేసే విధంగా నాలుగు లేబర్ కోట్ల రూపంలో తీసుకువచ్చి రాష్ట్రాలలో అమలు చేయాలని చెప్పిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి...దాన్ని పూర్తిగా వ్యతిరేకిచ్చినటువంటి కార్మిక సంఘం బిఆర్టియు కెసిఆర్ నాయకత్వంలో ఉన్న బడినటువంటి కార్మిక వర్గం..బిఆర్టియు ఎంత బలోపేతం అయితే నాలుగు లేబర్ కోడ్లను అంత బలంగా ఎదిరించవచ్చు ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ అనుబంధ సంస్థగా బిఆర్టియు ఉందని తెలియజేస్తున్నాను రాష్ట్రంలో కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కార్మికుల రక్షించడంలో, బిఆర్ఎస్ ,బి ఆర్ టి యు మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉంది. మేడే సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఉమ్మడి వరంగల్ జిల్లా , తెలంగాణ రాష్ట్ర కార్మిక సోదరులందరికీ మరోసారి మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను....ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల భారతి హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్రావు పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ నాయకులు నామాల సత్యనారాయణ నల్ల మనోహర్ రెడ్డి లెక్కల విద్యాసాగర్ రెడ్డి నాడెం శాంతి కుమార్ శ్రీధర్ రెడ్డి హమాలి డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా విభాగం బాధ్యులు,కార్మిక సంఘం నియోజకవర్గ జిల్లా నాయకులు, కార్మికులు , పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు....

## మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలు







-కార్మికులకు కార్మిక శాఖ మంత్రి వివేక్ ఫోన్ ద్వారా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 01,తెలంగాణ పత్రిక

అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపు దిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు.కార్మిక శాఖ ఆద్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

-అందరికీ గౌరవం ఇవ్వాలి

మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికులకు కనీస వసతులు కల్పిస్తుందని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు, లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత, విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంక్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సర్పంచులు సాగర్, రచన తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్లో పనిచేస్తున్న వారిని ఘనంగా సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డీ

సూర్యాపేట, తెలంగాణ పత్రిక ,మే 1

మే డే సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొప్పుల వేణారెడ్డి మార్కెట్‌లో పనిచేస్తున్న దడువాయిలు, స్లీపర్లు, హమాలీలు, మహిళా కూలీలు, ను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ, కార్మికుల కష్టమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్ గారు, ఐజజ వైస్ ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వర్లు గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం గారు, పట్టణ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు గారు, NSUI నియోజకవర్గం అధ్యక్షులు బద్దం విష్ణు నాని గారు, బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్ గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాపర్తి నాగరాజు గౌడ్ గారు, వెన్నె ఉపేందర్ నాయుడు గారు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

-నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 01,తెలంగాణ పత్రిక

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలి





-రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి

నర్సంపేట/దుగ్గొండి/ మే 01 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని రేకంపల్లి లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో హమాలి కార్మికులు ఉపాధి కూలీలతో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు, హమాలి సంఘం అధ్యక్షులు గట్టి గొప్పుల ఐలయ్య మేడే జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కొత్త లేబర్ కోడ్లను (వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, రద్దు చేయాలని కార్మిక సంఘాలు మే 1, 2026 నాటికి దేశవ్యాప్తంగా నిరసనలు, పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కోడ్లు కార్మికుల హక్కులను హరించి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా ఉన్నాయని, పాత చట్టాలను రద్దు చేయడం వల్ల సామాజిక భద్రత తగ్గుతుందని కార్మికుల ఆందోళన.లేబర్ కోడ్ల రద్దుకు ప్రధాన కారణాలు:నిరంతర పోరాటం: కార్మికులు తమ హక్కుల కోసం, ముఖ్యంగా సింగరేణి, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఈ చట్టాలను రద్దు చేయాలని కోరుతున్నామని అన్నారు.కార్మిక వ్యతిరేకత: 29 పాత చట్టాలను కలిపి రూపొందించిన ఈ 4 కోడ్లు, కార్మికులకు వ్యతిరేకంగా, యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు, ప్రధానమైన డిమాండ్లు:4 కార్మిక వ్యతిరేక కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలి. కార్మికులకు పనిభద్రత కల్పించాలి.కనిష్ట వేతనాలను పెంచాలి.ప్రత్యామ్నాయ పోరాటం: మే డే వేడుకల సందర్భంగా ఈ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కోడ్ల వల్ల కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. అమెరికాలోని షికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. హే మార్కెట్ వద్ద జరిగిన ఆందోళనలో 8 మంది కార్మిక నాయకుల త్యాగంతో, రక్త తర్పణతో ప్రపంచవ్యాప్తంగా నేడు 8 గంటల పని దినం అమలు అవుతున్నది. 1886లో మే ఒకటవ తేదీని శ్రామిక వర్గ, కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించాయి. ఆ పోరాట స్ఫూర్తిని తీసుకుని నేడు కార్మిక వర్గంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి, పని గంటలు పెంపుకి, శ్రమ దోపీడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒలిగే నర్సింగరావు, కొలుగూరి సుమంత్, హమాలి సంఘం ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన రాజేందర్ , కానుగుల కోటి, కొత్తూరి ఐలయ్య, బొమ్మరబోయిన నరసింహ స్వామి,పొన్నం సాగర్, ఎంగిలి రవి, మాదారపు సాంబయ్య, మట్టేవాడ పవన్,

# మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు





-సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగురవేత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 01,తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే" సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగురవేత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగురవేసి కార్మికుల ఐక్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్లో కార్మికులు ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాల అమలు, కార్మిక సంఘాల హక్కుల కోసం వీరోచిత పోరాటం చేసి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను స్మరించుకోవడం కోసం మేడేను ప్రపంచ కార్మిక దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. కార్మిక వర్గం దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 నుంచి 16 గంటల పని విధానాన్ని ప్రోత్సహించడం, కనీస వేతనాల అమలు లోపించడం, కార్మిక సంఘాల హక్కులు, సమ్మె హక్కులను పరిమితం చేయడం వంటి చర్యలు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇవి ప్రజలపై భారాలు మోపే విధానాలని విమర్శించారు. మేడే అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాలని సిఐటియు పక్షాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామంచ అశోక్, కుదుకల గిరిబాబు, హమాలి సంఘం అధ్యక్షుడు రాజనర్సు, పెగ్గర్ల లచ్చయ్య, జగన్, సుతారి సంఘం అధ్యక్షుడు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, రెడ్డివేని కనకయ్య, అలాగే అంజయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

-12 గంటల పని విధానం రద్దు చేయాలి.......

-8 గంటల పని విధానం అమలు చేయాలి.........

-నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..........

-ఎం సిపిఐ యు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మే 01 తెలంగాణ పత్రిక

మల్లంపల్లి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు చికాగో హె మార్కెట్లో అమరవీరుల చిందించిన రక్తం ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టింది ............ ఈ సందర్భంగా ఎంసీపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన పోరాటం, వారు చిందించిన రక్తం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచింది. చికాగో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే ఏటా మే డే (దినోత్సవం) ను జరుపుకుంటున్నాం.ఈ స్ఫూర్తితోనే, ప్రస్తుతం కార్మిక హక్కులను కాపాడుకోవాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పని విధానం, సెలవు సౌకర్యాలు, కనీస వేతన చట్టాలు ఈ అమరవీరుల త్యాగఫలితమే. 140 ఏళ్ల తర్వాత కూడా, చికాగో అమరవీరుల త్యాగఫలంతో సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేలా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన 4 'లేబర్ కోడ్లు' కార్మిక వర్గానికి పెను ప్రమాదకరమని అన్నారు.మేడే పిలుపు: మేడే స్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ, హక్కుల పరిరక్షణకు, కొత్త కార్మిక చట్టాల సవరణలను (లేబర్ కోడ్స్) రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపమని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తు కార్మికుల శ్రమను దోసి పెడుతున్నారని తక్కువ వేతనంతో 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ ప్రపంచ కుబేరులుగా భారత పెట్టుబడిదారి వర్గం దినదినం అభివృద్ధి చెందుతూ ఆర్మీకుల శ్రమను దోచుకుంటున్నారు భారతదేశంలోని రైతులను దోసుకొని రైతులను కూలీలుగా మారుస్తూ రైతు వ్యతిరేక చట్టాలు తీస్తూ నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా వివరిస్తున్నాయని అన్నారు మే డే ను స్ఫూర్తిగా తీసుకొని చికాగో వీరుల త్యాగాలను స్మరించుకొని దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చినారు. వెంటనే నాలుగు కోడ్ లను ఉపసహరించుకోవాలి ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి రైతు వ్యతిరేక చట్టాలు ఉపవానించుకోవాలి నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి అని డిమాండ్ చేసారు.... ఈ కార్యక్రమంలో సారా సాంబయ్య బోయిని సాంబయ్య వడ్లూరి వెంకన్న వేముల శ్రీనాథ్ అయితే సూరయ్య మొక్కల మల్లయ్య రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

-చంద్రశేఖర్ సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి, మే 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సీఐటీయు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయు మేడే సందర్భంగా జరిగిన జెండావిష్కరణ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చింది. కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా వారికీ లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది.ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు , బెరసరలు చేసే హక్కు, కార్మికుల తొలగింపులు, ఉద్యోగం భద్రత ఇంకా అనేక కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుంది. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రెటరీ ముధం అరుణ్ జిల్లా నాయకులు రాజనర్సు, మంద శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సత్యం మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ దీవెన వాటర్ వర్క్స్ నాయకులు ఆయాజ్ ప్రభాకర్ నర్సింగరావు గంగాధర్ ఖలీల్ శ్రీధర్ అమాలి సంఘం నాయకులు రమేష్ నర్సింలు స్వామి లింగం రాజేష్ గంగారాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీశ్వర్ సాయిబాబా ఈశ్వర్ ఎల్ఐసి నాయకులు నర్సింగరావు నర్సింలు నయీమ్ మెడికల్ రిప్రజెంటిటీ నాయకులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి సంతోష్ ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత..








**-హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 01,తెలంగాణ పత్రిక

బాలల భవిత.. అభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా బాల భరోసా పై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఈఐసీ కేంద్రంలో 85 మంది పిల్లలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పిల్లలకు చికిత్స అందిస్తుండగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ లు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్యపరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ ఎరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో అరైవ్.. అలైవ్ కింద రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారని గుర్తు చేశారు. డ్రైవర్లకు వైద్య, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. విద్య, వైద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. త్వరలో ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ ఇతర ఆసుపత్రుల పరిధిలో అధునాతన వైద్య సేవలు, నూతన బెడ్లు అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఆరోగ్యం సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ఒక్కో వారం ఒక్కో కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు జిల్లాలో అందుతున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు, అనారోగ్య బాధితులకు వైద్య సేవలు పొందేందుకు ఎల్ఓసీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. వేములవాడ, ఏరియా ఆసుపత్రి, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో మాత్రమే మోకాళ్ల ఆపరేషన్లు జరుగుతు న్నాయని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి కావలసిన వైద్య పరీక్షల యంత్రాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే వారికి ప్రేమ, గౌరవంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.

**-ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్య సేవలు**

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్ళు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, డీఐఓ నాగేంద్రబాబు, వైద్యులు సంపత్ కుమార్, దివ్య, నయీమా, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' ను ప్రారంభించిన కలెక్టర్

కామారెడ్డి , మే 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ--పోషణ అభియాన్, ఆరోగ్య శాఖ--ఆర్.బి.ఎస్. కెసంయుక్తంగా ప్రజాపాలన--ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 0-5 సంవత్సరాల లోపు చిన్నారుల్లో పెరుగుదల లోపాలు, అంగవైకల్యాలు, మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు, రిఫరల్, సూచనలు అందించడం ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాలోని 13 ఆర్ బి ఎస్ కె బృందాలు అంగన్వాడీ



కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ టీచర్లు 42 ప్రశ్నల ఆధారంగా గుర్తించిన చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించాయి. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడడం జరుగుతున్నడని కార్యక్రమం మొదటి రోజున జిల్లా ఆసుపత్రిలో 31 మంది రిఫర్ అయిన చిన్నారులకు అవసరమైన చికిత్స, మందులు అందజేశారు. చిన్నారుల పెరుగుదల లోపాలకు గల కారణాలను కలెక్టర్ అడిగి



తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవీందర్,ఆర్డీవో గిరి, వైద్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ రావ్, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు, ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు డిఎస్పీ గా పదోన్నతి

**-శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 1

జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు



నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

# ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ 327 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



సూర్యాపేట, తెలంగాణ పత్రిక, మే 1

సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ లో ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ 327 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ , రాష్ట్ర ఐఎన్టియుసి కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు, ఎలక్ట్రిక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



కామారెడ్డి , మే01,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నూతన బీడీ కార్మికుల సంఘం కార్యాలయం వద్ద సంఘం రాష్ట్ర కార్యదర్శి సిబ్బంది సత్యం శుక్రవారం మేడ ఉత్సవాలలో భాగంగా జెండాను ఎగురవేసి డైలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షన్ దారుల పెన్షన్ రెండింతలు పెంచాలని బీడీ కార్మికులకు నెలకు 24 రోజులు చేతినిండా పని కల్పించాలని నెలసరి డైలీ కార్మికులకు వేతనాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యంతో పాటు కార్మిక సంఘాల నాయకులు రాజేందర్ అసైన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన మహా పూర్ణాహుతి, మాలాధారణ కార్యక్రమాలు..

**-వీణవంకలో విరజిల్లిన ఆధ్యాత్మిక ప్రవచనాలు..**

వీణవంక ప్రతినిధి, మే 1( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా పూర్ణాహుతి కార్యక్రమం శుక్రవారం వైభవంగా సాగింది. ఉదయం 10 గంటలకు హోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో,పుష్పాలతో అలంకరించి, ఆలయం చుట్టూ, మాడవీధులలో



వెంకటేశ్వరుని స్మరిస్తూ భక్తి గీతాలతో భక్తులు పల్లకిలో ఊరేగిస్తూ గోవింద నామాలతో స్వామివారిని స్మరించుకున్నారు. అలాగే చివరి రోజైనా హనుమాన్ 11 రోజుల మాలాధారణ స్వీకరణ కార్యక్రమం ఆలయ అర్చకులు సతీష్ కుమార ఆచార్య ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా స్వీకరించారు . ప్రతి ఏటా మాదిరిగా హనుమాన్ భక్తులు ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధలతో హనుమాన్ స్మరించుకునేందుకు, కఠినమైన నియమాలతో దీక్షను స్వీకరించడం జరిగింది. అనంతరం వెంకటేశ్వర స్వామి,హనుమాన్ స్వామివార్ల కర్పూర హారతి ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం శకటోత్సవం కన్నుల పండుగగా జరగనుంది. మర్నాడు తెల్లవారుజామున రథోత్సవం జరుగునుందని, అనంతరం రథంపై స్వామి వారి ఆశీస్సులు భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నారని, కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనాన్ని పొంది, తీర్థ ప్రసాదాలు పొందగలరని ఆలయ అర్చకులు సతీష్ కుమారాచార్యులు కోరుతున్నారు.

## వీణవంక లో స్నేహ కార్యక్రమం పై అవగాహన

**-ఐకెపి - డి ఆర్ డి ఏ ఏపీఎం సుధాకర్..**

వీణవంక ప్రతినిధి, మే 1( తెలంగాణ పత్రిక).



ఐకేపీ - డి ఆర్ డి ఏ వీణవంక కార్యాలయం లో కౌమార దశ (ఆడోల్సెసెంట్ గర్ల్స్ ) బాలికలకు సంబంధించి స్నేహ (సేఫ్టీ , న్యూట్రిషన్ , ఎంపవర్మెంట్ ఫర్ ఆడోల్సెసెంట్ ) కన్వెర్జెన్సీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ , షీ టీం, ఏపిఎం , సీసీలు, అంగన్వాడీ టీచర్స్, వివోఏ లు ఆశ కార్యకర్తలు పాల్గొని వేసవి కాలంలో కిషోర బాలికల కోసం ఏర్పాటు చేయవల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. మే నెల లో నిర్వహించే కార్యక్రమాల బ్రోచర్ ను పంపిణి చేయడం జరిగింది.

## కామారెడ్డి స్మశాన వాటికన్ సందర్శించినచైర్మన్ కౌన్సిలర్ లు



కామారెడ్డి, మే 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిశ్మశాన వాటిక అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల విషయంలో డి పి ఆర్తయారీకి ప్రతిపాదనల కోసం పట్టణంలోని రెండు స్మశానాల లో సందర్శనను బీజేపీ కౌన్సిలర్ లు వాకౌట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు 16 మంది మాట్లాడుతూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం గత రెండు రోజుల క్రితం స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేయటానికి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇన్ని రోజులు లేనిది నేడు కొత్తగా స్మశాన వాటికలకు కోటి 30 లక్షల రూపాయలకు డి పి ఆర్ తయారు చేయటానికి ఈ రోజు ఛైర్మెన్ సమక్షంలో కౌన్సిలర్ లు సందర్శన పెట్టడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుంది. స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేస్తాం అంటుంటే ప్రభుత్వం తరుపున ఖర్చు చేయటం ఎందుకు అని, ఆ డబ్బులు పట్టణంలో వార్డుల అభివృద్ధికి కేటాయిస్తే బాగుంటుందని అన్నారు. స్మశాన అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు అని కానీ స్వచ్ఛంద సంస్థ ద్వారా అభివృద్ధి చేస్తాం అనగా డి పి ఆర్ తయారు చేయడం ఎందుకు అని ప్రశ్నించారు.

## జీపీవో ప్రమోషన్లలో రికార్డు అసిస్టెంట్ లకు కూడా అవకాశాలు కల్పించాలి

-రికార్డు అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్

కామారెడ్డి, మే 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్ స్కేలు జీతం పొందుతున్న జీపీవో లకు మాత్రమే ప్రమోషన్లు కల్పిస్తూ జీవో 74ను జారీ చేసింది.
అయితే, ఈ జీవో లో సవరణ ఆమెండమెంట్ చేసి, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ఒ ఎస్ పదవుల నుండి జీపీవో లుగా విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ప్రమోషన్లలో సమాన అవకాశాలు కల్పించాలని రికార్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఉద్యోగుల న్యాయమైన హక్కు కాబట్టి, ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. జిపిఓలకు తమ సొంత నియోజకవర్గంలో కాకుండా పక్క నియోజకవర్గంలో డ్యూటీ చేయాలని ఉన్న నిబంధన వల్ల అనేక మంది ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి పక్కా మండలంలో అందుబాటులో ఉన్న మండలాలలో ఉద్యోగాలు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు వెంటనే ప్రభుత్వం స్పందించి తమ గోడును విని తమకు న్యాయం చేయాలని కోరారు.

## తరోడ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




ముధోల్: 01మే(తెలంగాణ పత్రిక)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంతో రైతులు వ్యవసాయంలో మెలుకువలు పాటించి , అధిక లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్తలు సతీష్ కుమార్, అక్షయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తరోడ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ... పంట పొలాల్లో అధిక యూరియా వినియోగం వల్ల జరిగే నష్టాలు, రసాయన ఎరువుల వల్ల దుష్ఫలితాల గురించి తెలియజేశారు. సేంద్రియ పద్ధతిలు, జీవ రసాయన విధానాలు పాటించడం ద్వారా కలిగే లాభాల గురించి తెలియజేశారు. మృత్తికను సంరక్షించుకునే విధానాల గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది రైతులు పాల్గొని సందేహాలను శాస్త్రవేత్తలు నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరిపోద్దిన్, మండల వ్యవసాయ అధికారి రచన, ఏఈఓ రాణి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా మే డే ఉత్సవాలు





కామారెడ్డి , మే 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, షుగర్కేన్ చైర్మన్ ఇర్షాద్ ఉద్దీన్, జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ సహాయక కార్మిక కమిషనర్ డా. మున్నం శశికుమార్ పాల్గొన్నారు.కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏ టి సి తాడ్వాయి విద్యార్థులు, జిల్లా కళాబృందం సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపికైన కార్మిక దినోత్సవ అవార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఉత్తమ పరిశ్రమగా బేసిస్ లాబొరేటరీస్ ఎంపిక కాగా, ఉత్తమ ఉద్యోగులుగా సయీద్ కమ్రుద్దిన్ (కార్మిక శాఖ), శ్రీమతి కృప (ఉపాధి శాఖ), రమేష్ తాడ్వాయి)లకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే ఏ టి సి తాడ్వాయి ప్రిన్సిపాల్ను ప్రత్యేకంగా సత్కరించారు.అదేవిధంగా వివిధ కార్మిక సంఘాల నాయకులను కూడా ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగం పురోగతికి కార్మికుల కృషే పునాది అని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికులు తమ హక్కులతో పాటు విధులను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

# మే డే దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) మే 1

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు గ్రామ స్వరాజ్యం గ్రామ అభివృద్ధి పైన ఆధారపడి ఉన్నది. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంతోపాటు సరిపడా నిధులు సమకూర్చాలి.కేంద్ర ప్రభుత్వం నుండి 15వ ఆర్థిక సంఘం ద్వారా వస్తున్న నిధులు తప్ప గ్రామపంచాయతీలకు రాష్ట్రం నుండి నిధులు రావడం లేదు.గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు వేతనాలు గ్రామపంచాయతీ ద్వారా చెల్లించడం వలన పంచాయతీలపై భారం పడుతుంది. నిధులు విడుదల లేక గ్రామాల అభివృద్ధి జరగడం లేదు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు వేతనాలు ప్రభుత్వం ద్వారా చెల్లించినట్లయితే స్థానిక సంస్థలపై భారం పడకుండా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయి గత ప్రభుత్వంలో కేసీఆర్ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చారు.గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో పల్లెల్లో, గ్రామాలలో,వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డ్స్,చెత్త సేకరణకు ట్రాక్టర్లు, హరితహారం పేరుతో చెట్లు నాటడం, క్రీడ మైదానాలు నర్సరీలు ఏర్పాటు చేశారు.ఇప్పుడు వచ్చిన ఈ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో మెరుగైన పాలన చేస్తుంది అనుకుంటే పాలన పక్కనపెట్టి కనీసం రైతులకు రైతుబంధు ఇవ్వడం లేదు, రైతులు కల్లాలలో 15 రోజులు క్రితం నుండి దాన్యం పోసిన రిబ్బన్లు కట్ చేస్తున్నారు అధికారులు కానీ వడ్లు కొనడం లేదు. ఈ ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి, రైతుల భవిష్యత్తు ఏంటి అని ప్రశ్న తలెత్తుతుంది..? ఈ పరిపాలన ఇంకా ఎన్ని రోజులు భరించాలి.రేవంత్ రెడ్డి పోవాలి కెసిఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.



రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో వ్యవసాయ ఉత్పాద పంటలకు ప్రతి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని,రైతుబంధు సంవత్సరానికి 15000 ఇస్తానని రాహుల్ గాంధీ చెప్పినారు కాబట్టి ప్రజలు నమ్మినారు.ఈ రేవంత్ రెడ్డి మాటలను ఎవరు నమ్మరు.ఈ ప్రభుత్వంలో రాహుల్ గాంధీ మాట చెల్లుబాటు కావడం లేదు. ఈనెల 6 వ తేదీన వరంగల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు చేసిన హామీలు అమలవడం లేదని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రైతు సభ ద్వారా ఉద్యమం చేపడుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగి రైతుల వడ్లు మొక్కజొన్న త్వరితగతిగా కొనాలని ఆశిస్తున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచులను మాతో కలిసి పనిచేస్తేనే నిధులు వస్తాయని అంటున్నారు, పనిచేస్తే నిధులు వస్తాయా...? అలాగైతే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ సంకలో సొరాల అని అన్నారు.గ్రామపంచాయతీ పాలకవర్గాలు సర్వ స్వతంత్రులు. గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని తొలగించే బాధ్యత ఎవరికి లేదు.గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఉప సర్పంచ్ కి చెక్ పవర్ ఉంది గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడింది కాబట్టి డిజిటల్ కి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వద్ద ఉండాలి. మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు లాగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ప్రావిడెంట్ ఫండ్ కల్పించాలి.చల్గల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత.మాజీ జడ్పీ వైస్ చేర్మెన్ హరి చరణ్ రావు, కార్యకర్తలు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు ఘన సన్మానం

-ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ అభినందనలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 01,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ త్రివేణి హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. మదీనాగూడ త్రివేణి హై స్కూల్ విద్యార్థులు సిఆర్ఓ సాయి నరసింహారావు ఆధ్వర్యంలో మసీద్బండలోని రవికుమార్ యాదవ్ కార్యాలయాన్ని





మర్యాదపూర్వకంగా సందర్శించారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మనస్విని (585), హర్షిత (585), పూజిత (584), ఆదిత్య సాయి (583)తో పాటు మరో 17 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించి విశేష ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విషయ పరిజ్ఞానంతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. త్రివేణి స్కూల్ యాజమాన్యం డాక్టర్ వీరేంద్ర చౌదరి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారని, వారి నిబద్ధతకు ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, ఏసిఆర్ఓ నరేష్, నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# కామారెడ్డి పట్టణంలోని స్మశాన వాటిక అధునాతనంగా తీర్చిదిద్దుతా

-వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి

కామారెడ్డి, మే 01, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల స్మశాన వాటికను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చారు. స్థానిక జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య లు సుభాష్ రెడ్డి ఇంటికి వెళ్లి సుభాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెజవాడ భూమేష్ గుప్తా, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, ఈ సంఘాల ప్రతినిధులు తదితరులు సుభాష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వారు కోరడంతో సుభాష్ రెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విలేకరులకు తెలిపారు.



# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





-కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మే

శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు. కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్. సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయి




-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మే

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్ ప్రతిమా సింగ్ యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయని అన్నారు.శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ సంబంధిత యువతతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ పై యువతకు పలు సూచనలు సలహాలు అందించారు. యువతకు కెరీర్ తాను ఎంచుకున్న రంగంలో నాణ్యమైన గుణాత్మక విద్య ద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రతి విద్యార్థి జీవితంలో ఏదో ఒకసారి ఓటమి అనేది తలుపు తడుతుందని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు ఓటమి గెలుపుకు నాంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి మరలా కష్టపడి చదివి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని. అన్నారు. విద్యార్థులు మరియు ఉద్యోగులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వానికి తగిన సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో సహాయపడే ఒక వ్యవస్థీకృత ప్రక్రియ. అని వివరించారు.ఇది సరైన కోర్సుల ఎంపిక, లక్ష్య నిర్దేశం, మరియు ఉద్యోగ అవకాశాలను గుర్తించడంలో మార్గనిర్దేశం చేస్తుందన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ శిక్షణ మీకు ఎంతగానో దోహదపడుతుందని మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం కెరీర్ గైడెన్స్ యువత భవిష్యత్తుకు మార్గనిర్దేశంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి మహా జాతర



-వ్యాస పూర్ణిమ సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన ఆలయం
-ఘనంగా జాతర వేడుకలు

ఆత్మకూరు, మే 01: (తెలంగాణ పత్రిక):

వ్యాస పూర్ణిమను పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన మహా జాతర అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఉదయం నుంచి భక్తులు బారులు తీరుతూ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆరుట్ల మాదాపూర్ ఆచార్యులు వేదమంత్రాల మధ్య స్వామివారికి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించబడింది. మండలంలోని తిరుమలగిరి, కామారం, నీరుకుల్ల, పెంచికలపేట, గుడెపాడు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, హనుమాన్ మాల దీక్షదారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతీకగా బండ్లు తిరుగుట, మొక్కులు తీర్చుకోవడం వంటి కార్యక్రమాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. తాగునీరు, భద్రత వంటి అంశాలలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా జరిగిన ఈ శ్రీ వేణుగోపాలస్వామి



మహా జాతర ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ భక్తులను ఆకట్టుకుంది. జాతర విజయవంతంగా ముగియడంతో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భజన మండలి బృందం ,భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ముధోల్ లో ఘనంగా మే డే ఉత్సవాలు



ముధోల్: 01మే(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంధం లింగన్న ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కార్మికుల జెండా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే దినోత్సవ కార్మికులకు, కష్టజీవులకు అండగా ఉండి 18గంటల పని దినానికి వ్యతిరేకంగా పోరాడి చికాగో నగరంలో రక్త దర్పణం చేసి కార్మికుల పని దినాన్ని 8 గంటలకు సాధించుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను పని దినాన్ని పెంచి శ్రమదోపిడి చేస్తుందని పేర్కొన్నారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడితేనే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గుల హన్మండ్లు, నాగేష్, వెంకటేష్,రవి, సంతోష్, బాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వరి కుప్పలు పోయొద్దు: ఎస్సై అశోక్

ఇల్లంతకుంట మే 1 తెలంగాణ పత్రిక



రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రైతులు తాము పండించిన ధాన్యాన్ని కేటాయించిన ఐకేపీ కేంద్రాల్లోనే ఆరబోసుకోవాలని ఎస్సై అశోక్ సూచించారు. శుక్రవారం మండలంలోని కందికట్కూర్ గ్రామంలో రోడ్డుపై ఉన్న బండరాళ్లు, ధాన్యం కుప్పలను ఎస్సై, పోలీసు సిబ్బంది స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు రోడ్లను ఆక్రమించకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా మేడే వేడుకలు



ఇల్లంతకుంట, మే 1 తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ ఎం.రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యమని, దేశ ఆర్థిక పురోగతిలో కార్మికుల కృషి కీలకమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికుల సేవలను కొనియాడారు. వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్మికులను శాలువాతో సన్మానించి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువజన సంఘాల అధ్యక్షుడు, 2వ వార్డు సభ్యుడు రేగుల కార్తిక్, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్‌గౌడ్, కునబోయిన రఘు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కార్మిక సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

ముధోల్: 01మే(తెలంగాణ పత్రిక)



మండలంలోని మచ్కల్ గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ది పొందిన మల్లెపూల జ్యోతి గృహప్రవేశం ఎంపీడీవో లవ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇండ్లను త్వరతగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో లవ్ కుమార్ ను ఘనంగా శాలవాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మ స్వరూప్,నాయకులు లక్ష్మీ నర్సాగౌడ్ తో పాటు తదితరు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమ హాస్టల్ ఆకస్మిక తనిఖీ





-దళిత అభివృద్ధి సంక్షేమ హాస్టల్ జిల్లా అధికారి శ్రీనివాసరావు

కొత్తగూడ మండల ప్రతినిధి మే 01. (తెలంగాణ పత్రిక)

మహబూబాద్ జిల్లా, పాకాల కొత్తగూడా మండల కేంద్రంలో దళిత అభివృద్ధి సంక్షేమ హాస్టల్ ను తనిఖీ చేసిన, దళిత అభివృద్ధి సంక్షేమ జిల్లా అధికారి శ్రీనివాసరావు. కొత్తగూడ మండల కేంద్రంలో ని సంక్షేమ హాస్టల్ తనిఖీ చేసి, హాస్టల్ లోనే బిల్డింగులను పరిశీలించి, వాటిని పునరుద్ధరించాలని లేకపోతే ఇబ్బందులు తలెత్తుతాయని గ్రహించి, వేరే ప్రైవేట్ బిల్డింగ్ అద్దెకు తీసుకోనైనాసరే దళిత పిల్లల కోసం సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు సంక్షేమ హాస్టల్ పునః ప్రారంభించాలని లేకపోతే రెండు మండలాలు గంగారం, కొత్తగూడ మండలం లోని ఉన్న దళిత పిల్లలకు, మంచి పౌష్టిక ఆహారాన్ని అందించి విద్య అందించేందుకు ప్రభుత్వం ముందుందని ఆయన అన్నారు. 2 మండలాలకు ఉపయోగపడే ఈ హాస్టల్ ను తొందరగా అభివృద్ధి చేసి, పిల్లలకి అందించే విధంగా ముందుండాలని ఆయన కోరారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామ, మండల నాయకులతో చర్చించి తొందరగా బిల్డింగులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కొత్తగూడ మండల అధ్యక్షుడు రాజ్యం సారంగం, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఇరుప రాజేశ్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రూప్ సింగ్, మరి రెండు మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, అదేవిధంగా ఏజెన్సీ దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జిమ్మిడి వెంకన్న, యాదగిరి కిరణ్, కొత్తగూడ మండల యూత్ నాయకులు, తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పశువుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరులో కన్నులపండువగా నృసింహ స్వామి కళ్యాణం





-రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క
-వైభవంగా ముత్యాల తలంబ్రాల వేడుక;
-భక్తజన సంద్రం మల్లూరు క్షేత్రం

మంగపేట, మే 01:(తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో వెలసిన ఆరవ శతాబ్దపు పురాతన స్వయంభూ క్షేత్రం, శ్రీ హేమచల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. ఆలయ ఈఓ మరియు అర్చక బృందం మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అభిజిత్ లగ్నమందు వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణంలో ఆమె పాల్గొని, స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణం అనంతరం మంత్రి స్వామివారిని దర్శించుకోగా, అర్చకులు ఆలయ విశిష్టతను మరియు చరిత్రను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా అర్చక బృందం మంత్రికి స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేసి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడకుల అశోక్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఏఎస్పీ మనన్ బట్, పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, ఎంఆర్ఓ తోట రవీందర్ మరియు మల్లూరు దేవస్థానం ఏవో వీరస్వామి పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ వేడుకలో పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

# తెలంగాణ మాదిగ చర్మకారుల జిల్లా సదస్సు ఘనంగా

## నూతన కమిటీ ఎంపిక, హక్కులపై అవగాహన కార్యక్రమాలు

భద్రాద్రికొత్తగూడెంజిల్లా,మే 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సదస్సు సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం ముఖ్య ఆకర్షణగా నిలిచింది.

-నూతన కమిటీ వివరాలు:

-జిల్లా గౌరవ అధ్యక్షులు:
దాసరి సంజీవి, దాసరి లక్ష్మి, వలస సీతారాములు, ఇనుపనూరి బాబు

జిల్లా అధ్యక్షుడు:
అనుమాల ఇర్మియా

-ఉపాధ్యక్షులు:
సత్తాల యశ్వంత్ కుమార్, పెద్దపూడి ప్రకాష్, దాసరి రమేష్, గడ్డపార్ల శ్రీనివాస్

జిల్లా ప్రధాన కార్యదర్శి:
తెన్నేటి పవన్ కుమార్

-సహాయ కార్యదర్శులు:
దామర్ల బాబు నరసింహారావు, వై. భువనేశ్వరి, పెంబుల అయోధ్య, దాసరి శ్రీనివాస్ (మచ్చ శీను)

-ప్రచార కార్యదర్శులు:
చుట్టుగుళ్ల నాగరాజు, ఇనపనూరి నవీన్, పెద్దపూడి అవినాష్, పెద్దపూడి శివ

ఆర్గనైజేషన్ సెక్రటరీలు:
ముసుకుడి ప్రభు, మంద సంధ్య

కోశాధికారులు: గంగపురి దుర్గారాణి, పర్లపల్లి మల్లికార్జున్

-ముఖ్య అతిథులు:
ఈ సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా, జేఏసీ రాష్ట్ర చైర్మన్ పూసపాటి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ, కార్పొరేటర్ కంచర్ల జమలయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బొమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వే లేటి వెంకటేశ్వర్లు, దాసరి సారథి, మాతంగి సంతోష్, బొంకూర్ పరమేష్, సిద్దెల రవి జీవన్ కుమార్, గార్లపాటి నాగేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులపై అవగాహన -- రెండు వర్గాల పాంప్లెట్లు చర్చనీయాంశం సదస్సులో ప్రజల హక్కులు, ప్రభుత్వ సేవలు, చట్టపరమైన అంశాలపై అవగాహన పెంపు ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు విడివిడిగా పాంప్లెట్లు విడుదల చేయడం విశేషంగా మారింది.

-మొదటి పాంప్లెట్‌లో:
ప్రజలు తమ హక్కులను తెలుసుకొని, అధికారులు అన్యాయం చేస్తే చట్టపరంగా ప్రశ్నించాలని సూచించారు. నిర్దిష్ట కాలపరిమితిలో సేవలు పొందే హక్కు, అనవసర ఖర్చులు లేకుండా అధికారిక మార్గాల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని వివరించారు.



-రెండో పాంప్లెట్‌లో:
ప్రభుత్వ సేవల్లో పారదర్శకత అవసరమని, అధికారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ప్రజలు సరైన విధానంలో దరఖాస్తులు చేసి తమ సమస్యలను వేగంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ రెండు పాంప్లెట్లలో కోర్టు తీర్పులు, చట్టపరమైనఅంశాలు ప్రస్తావించబడటం గమనార్హం. ప్రజల్లో హక్కులపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

## తిమ్మంపేట గ్రామంలో ఘనంగా కార్మిక దినోత్సవం వేడుకలు



మంగపేట,మే 01(తెలంగాణ పత్రిక)

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో హమాలీ కార్మికులతో కలిసి సంఘం అధ్యక్షుడు పోదేం సుధాకర్ మేడే జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ..కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు పోదేం సుధాకర్,బంటు రాజు, కల్తీ మధు, పోలేబోయిన అర్జున్ రావు,గుండు నాగయ్య, తాటి శ్రీకాంత్, పాయం ఆదినారాయణ,నంది నర్సింహారావు, పాయం నరేష్,కుంధమళ్ళ రాంబాబు, పూస ఉపేందర్, బోడ నర్సింహా రావు, బిలపాటి బాబు, బండి నర్సింహా రావు, గుగ్గిళ్ళ శ్యాము తదితరులు పాల్గోన్నారు.

## బి ఎల్ టి యు ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు




కామారెడ్డి ,మే0 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ ఆద్వర్యంలో 140వ మేడే జెండా ను తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగారపు యెల్లయ్య, మేడే, జెండా ను ఎగురవేశారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు, లక్ష్మి, రాద తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం లాభసాటి




కామారెడ్డి, మే1(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విని మాట్లాడుతూ..రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే శాస్త్రీయ పద్ధతులను అనుసరించాల న్నారు. ప్రత్యేకంగా సేంద్రీయ వ్యవసాయం,సూచించిన మేరకు ఎరువుల వినియోగం,పంట మార్పిడి,సాగునీటి పొదుపు వంటి అంశాలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తే దిగుబడులు పెరగడంతోపాటు సాగు పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఏఎంసీ చైర్మన్ సంగ్యనాయక్,సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రణీత,కవిత,శ్రీనివాస్ నాయక్,గాయత్రి,కళ్యాణి,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి

సూర్యాపేట తెలంగాణ పత్రిక మే 1



చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మేడబోయిన నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, వార్డ్ మెంబర్ దాసరి లింగయ్య, యూత్ అధ్యక్షులు పల్లేటి వీరబ్రహ్మం, ఓబీసీ సెల్ అధ్యక్షులు బిట్టు రాంబాబు, యూత్ ఉపాధ్యక్షులు గుండు రామ్మూర్తి, రైతు సంఘం అధ్యక్షులు గుడిసె ఎల్లయ్య, ఏసోబు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి జిల్లా టాపర్ గా కావ్యశ్రీకి ప్రశంసల వెల్లువ






**-శాలువాలతో ఘన సన్మానం, నగదు బహుమతులు అందజేత**
**-లక్ష్యంతో చదువుకుంటే బంగారు భవిష్యత్తు**
**-మల్లంపల్లి సర్పంచ్ బూర రాధిక హేమచంద్ర గౌడ్**

నర్సంపేట/దుగ్గొండి/ మే 01 తెలంగాణ పత్రిక

ఇటీవల వెలుబడిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొంది వరంగల్ జిల్లా టాపర్ గా ఘనత సాధించిన మల్లంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన జనగం కావ్య శ్రీ కి ప్రశంసలు వెల్లువెత్తాయి. శుక్రవారం దుగ్గొండి మండలం మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి అధ్యక్షతన వరంగల్ జిల్లా టాపర్గా ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన జనగాం కావ్య శ్రీ కి సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ బూర రాధిక హేమచంద్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ఎదగడం ఖాయమని అన్నారు. నేటి విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు చదివే అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి మల్లంపల్లి గ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. కావ్యశ్రీ కి రూ. 5 వేల నగదు తో పాటు పూలమాలతో సత్కరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయని ఎందుకు ఉదాహరణ కావ్య శ్రీ అని తెలిపారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు సాధించినప్పుడే గురువులకు తల్లిదండ్రులకు ఆనందదాయకం అని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు భార్గవి మాట్లాడుతూ కావ్య శ్రీ ఉన్నత చదువుతోపాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంటుందని అన్నారు.

పట్టుదలతో చదివిన విద్యార్థి కావ్యశ్రీ ఎస్ఎస్సి పరీక్షలలో 56 మార్కులతో 96 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మొదటి స్థానం నుంచి ప్రభంజనం సృష్టించిందని తెలిపారు. నేడు కావ్య శ్రీ కి జిల్లా మొదటి టాపర్ కైవసం చేసుకోవడం వల్లనే మల్లంపల్లి హై స్కూల్ పేరు జిల్లా లెవల్లో మారుమోగుతుందని ఈ సందర్భంగా కొనియడారు. మండల జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించి జిల్లా టాపర్ గా ఉన్న కావ్యశ్రీకి కపిల్ చిట్ ఫండ్ కంపెనీ మండల టాపర్ గా రూ.5 వేలు,జిల్లా టాపర్ గా రూ.1 లక్షా నగదు అందనున్నదని తెలిపారు.మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు బహుమతిగా ఇస్తారన్నారు.

**-భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు కావటి శ్రీనివాస్**

అలాగే మరో ఇద్దరు ఉపాధ్యాయులు శ్రీనివాస్,విశ్వరాజ్ గోపాల్ బృందం కావ్యశ్రీ కి రూ. 10 వేలు బహుమతి ప్రకటించారు.అదే పాఠశాల రెండవ టాపర్ వెండి మేఘన 5 వేలు బహుమతిగా ప్రకటించారు.కావ్యశ్రీకి తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశంసలుమల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తడుక కొమురయ్య సువర్ణ మనవరాలు కావ్య శ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేల నగదుతో శాలువాతో సన్మానించారు.

**-మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు బహుమతి**

మల్లంపల్లి హైస్కూల్ కు చెందిన జనగాం కావ్య ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి జిల్లా మొదటి టాపర్ గా ప్రతిభ కనబరిచింది. ఈ నేపథ్యంలో మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేశారు.పాఠశాల 3 టాపర్ గా ఉత్తీర్ణత సాధించగా అదే పాఠశాలకు చెందిన రఘునాదం అనే ఉపాధ్యాయుడు చిన్నారి డిగ్రీ చదివే వరకు 5 వేల చొప్పున నగదు బహుమతిని ఇస్తున్నామని ప్రకటించారు. అయితే తల్లిదండ్రులు లేని శిరీషకు గత కొన్ని సంవత్సరాలుగా స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నారని శిరీష తెలిపింది. అనంతరం పాఠశాల అధ్యాపకులు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తాత్కాలిక చార్ట్ మెమోలు అందజేశారు. ఈకార్యక్రమంలో గుడ్డేల్లులపల్లె సర్పంచ్ రాజు, మల్లంపల్లి ఉప సర్పంచ్ సూరయ్య, రిటైర్డ్ ఏఎస్ఐ ముత్యాల కుమారస్వామి గౌడ్, మహిళా సంఘ ప్రతినిధి రజిత, ఉపాధ్యాయురాలు పి.కృపాల్, ఆర్. దేవేందర్ బి.మహేంద్రనాథ్, కె.శ్రీనివాసు, ఎన్.రఘునాధం, కె.సుధాకర్ ,తాజుద్దీన్, పద్మశ్రీ ,ఎన్. నాగేష్, గుడ్డెలుగులపల్లె మాజీ సర్పంచ్ జంగిలి రవి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం వేడుకలు

**-ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి**
**-కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి**
**-టి యు సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు డిమాండ్**

కొత్తగూడ మండల ప్రతినిధి మే 01. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తుందని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా నాయకుడు ల్యాదల్ల రాజు డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ప్రపంచ కార్మికుల 140 మేడే దినోత్సవం సందర్భంగా, కొత్తగూడ కేంద్రం అదేవిధంగా ఓటాయి గ్రామంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ.. ఉచిత బస్ పెట్టడం వల్ల ఆటో కార్మికులు అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12,000 ఇస్తామన్నా హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నాలుగు నల్ల చట్టాలను తీసుకువచ్చి కార్మికుల పొట్టగొడుతుందని, దీనిని ప్రతి కార్మికుడు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాల వలన అధిక పని భారం, తక్కువ వేతనంతో కార్మికులు పనిచేయవలసి వస్తుందని దీంతోపాటు హక్కులను కాల రాస్తుందని అన్నారు. కనీసం కార్మికుడు సమ్మె చేసుకునే హక్కును కోల్పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే 140 ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కంగాల పాపన్న, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు, హమాలి సంఘం అధ్యక్షుడు నీరటి నరసయ్య, నాయకులు చేలకలపల్లి మురళి, గట్టి నాగరాజు, బుగ్గల సురేష్, గ్రామ పెద్దలు సోమిరెడ్డి, వల్లేపు రమేష్, సైదులు, ల్యాదల్ల సోమ నర్సయ్య, చంద్రమౌళి, హచ్య, ఐలేశ, వసంతరావు, మల్లికార్జున్, రాజు, జ్ఞానేందర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేట లో ఘనంగా మేడే వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవం "మేడే" సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్మికులు మేడే జెండాను ఎగురవేసి కార్మికుల ఐక్యతను ప్రదర్శించారు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుడికాడి కుమార్ పారిశుద్ధ కార్మిక అధ్యక్షులు బిక్షపతి హమాలి సంఘం అధ్యక్షుడు అక్కపెల్లి సిద్ధిరాములు పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు కడారి సత్యం సెస్ కార్యాలయం సెస్ సిబ్బంది తోపాటు వివిధ సంఘాల కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్లో కార్మికులు ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాల అమలు, కార్మిక సంఘాల హక్కుల కోసం వీరోచిత పోరాటం చేసి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను స్మరించుకోవడం కోసం మేడేను ప్రపంచ కార్మిక దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. కార్మిక వర్గం దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 నుంచి 16 గంటల పని విధానాన్ని ప్రోత్సహించడం, కనీస వేతనాల అమలు లోపించడం, కార్మిక సంఘాల హక్కులు, సమ్మె హక్కులను పరిమితం చేయడం వంటి చర్యలు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇవి ప్రజలపై భారాలు మోపే విధానాలని విమర్శించారు.మేడే అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా -- పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో సెల్ పాయింట్ ఘన ప్రారంభం.. సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,1. మే తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి






పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో నేడు SR మొబైల్స్.. ఓనర్ శివ సెల్ ఫోన్ సర్వీస్ సెంటర్" ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురిమెళ్ళ శంకర్, దాసరి సాంబశివరావు, విష్ణువర్ధన్ హాజరై దుకాణాన్ని ప్రారంభించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగమైపోయాయని, ఇటువంటి సేవా కేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఒకే చోట మొబైల్ రిపేరింగ్, యాక్సెసరీస్ మరియు సేవలు అందించడం వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.దుకాణంలో అన్ని రకాల మొబైల్ ఫోన్లకు సంబంధించిన సర్వీసులు, యాక్సెసరీస్ అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, వ్యాపారులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ పరిశీలన

**-గంభీరావుపేట మండలం లోని రైస్ మిల్లు తనిఖీ**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే -01

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లుపకడ్బందీగా చేయాలని సూచించారు.అనంతరం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు పరిశీలనలో తహసీల్దార్లు మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు అల్లం వారి మొదటి కానుక

**-అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి మొదటి విడతగా 1,00,000 (ఒక లక్ష) విరాళం**



పరకాల/గీసుకొండ/ మే 01 తెలంగాణ పత్రిక

రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి తమ ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు.అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపనకు తొలి దశ (మొదటి విడత)గా రూ.1,00,000 విరాళాన్ని జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్ , గుడి చైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లు కు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రడం భరత్ , గుడి చైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లు గ్రామ ప్రజల తరఫున అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుగ్గొంపూడి రాయపురెడ్డి, మారం రెడ్డి, జార్జి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దర్శనాల కుమారస్వామి, దర్శనాల రాజేష్ ఇతరులు పాల్గొన్నారు.అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం.

# కార్మిక చట్టాలను మార్చి వర్గ దోపిడీకి ఆజ్యం పోస్తున్న రాజకీయ పార్టీలను పాతి పెడతాం





**-మరో కార్మిక ఉద్యమం ముందుకు తెస్తాం**
**-సిఐటియు మండల కార్యదర్శి గౌరీ**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి కార్మికులకు శరాఘాతంగా మారే శ్రమ దోపిడీల కు గురిచేస్తూ కార్మిక చట్టాలను మార్చి వర్గ దోపిడీకి ఆద్యం పోస్తున్న రాజకీయ పార్టీలను పాతర వేస్తామని సిఐటియు మండల కార్యదర్శి గౌరీ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ఉన్న హమాలి గ్రామపంచాయతీ భావన నిర్మాణ కార్మికులతో కలిసి మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి ఎర్రజెండా పక్షాన కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి కార్మిక చట్టాలను మారుస్తున్న ప్రభుత్వాలను కూలదోయడానికి ముందుకు రావాలని గౌరీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమెరికాలోని సికాగోలో కార్మికులు తమ హక్కుల కోసం ఉవ్వెత్తిన ఎగిసిన రోజు, పనిగంటలు తగ్గించాలని పని వద్ద భద్రత కల్పించాలని పనికి తగ్గ ప్రతిఫలం కావాలని బాల కార్మిక వ్యవస్థ తొలగించాలని ఉద్యమించిన రోజులు అందరూ మనస్ఫూర్తిగా గౌరవించాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు శ్రమదోపిడి ఎక్కువై కార్మికులను నడ్డి విరుస్తున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. పనిచోట భద్రత లేదన్నారు. పనిగంటలు కూడా పెంచుతామనడం సమంజసం కాదన్నారు. శ్రమ శక్తిని ఆదరించి శ్రామికులను గౌరవించినప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. సకల జనులకు ఉపాధి దొరికి అందరూ హాయిగా ఉన్నప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేందర్ రెడ్డి నరేందర్ విద్యుత్తు కార్మికులు అమాలి కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# హస్తాల్ పూర్ లో వైభవంగా

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల పరిధి హస్తాల్ పూర్ గ్రామ శివారులో పాండవుల గుట్ట పరిసరాల్లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా శుక్రవారం కళ్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు గుట్టల పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో హస్తాల్పూర్ గ్రామ సర్పంచి నరసింహారెడ్డి దంపతులు మరికొంతమంది స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి చందన విలేపనం ఆకు పూజ సుదర్శన హోమం నిర్వహించారు. భక్తులు స్వామివారికి ఒడిబియాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి లోటు లేకుండా హస్తాల్ పూర్ గ్రామ నివాసి ఆలయ అభివృద్ధి కర్త ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగ చారి తోపాటు గ్రామ పెద్దలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు







**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ .**

నర్సంపేట మే 01 తెలంగాణ పత్రిక

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐ ఎన్ టి యు సి ఆహ్వానం మేరకు మే డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ..ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ కూడలి నుండి పెద్ద ఎత్తున కార్మిక నాయకులతో,కార్మికులతో ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్డ దగ్గరికి చేరుకొని.. కార్మికుల జెండా గద్దె వద్ద కొబ్బరికాయ కొట్టి ఐ జెండా ఆవిష్కరించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చెమటతో,కష్టంతో మన దేశ ప్రగతి రథాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రతి కార్మిక సోదర/సోదరీ మణులందరికీ హృదయపూర్వక కార్మిక దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.. కార్మికుల శ్రమే ఈ దేశానికి నిజమైన సంపద అని..వారి అంకితభావమే మన భవిష్యత్తుకు పునాది అని కొనియాడారు, కార్మికుల హక్కులను పరిరక్షించడం,వారి సంక్షేమాన్ని నిర్ధారించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని.ఆ దిశగానే కాంగ్రెస్ ప్రభుత్వ నడుస్తున్నది.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మిక శక్తికి కట్టుబడి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు కంచు రవి, ఐఎన్ టియుసి డివిజన్ ఇంచార్జ్ ఆకు తోట ఇంద్రసేనారెడ్డి, కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ టౌన్ అధ్యక్షులు ఇస్రం కుమార్,కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ టౌన్ ఇంచార్జ్ కొమ్ము వినయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ మాదాసి రవి, బాణాల ప్రసన్న శ్రీనివాస్,ఎండి అయూబ్ ఖాన్ , ఎలకంటి విజయ్ కుమార్,పొన్నాల మనిషా ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి,మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగెల్లి సారంగం, కటా రఘు,దండెం రతన్,గండు గిరి,లక్కర్స్ రమేష్, బిట్ల మనోహర్, అడ్వకేట్ కందకట్ల వీరేశం,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిప్ప నాగ,మెర్గు కిరణ్,భూక్యా గణేష్,దేవోజు హేమంత్,చీకటి శివమణి,నాడెం కన్నా,అభి వివిధ అడ్డాల కార్మికులు, కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది..

# అంబులెన్స్‌లో క్షేమంగా ప్రసవం

**-ప్రాణాలు నిలిపిన 108 సిబ్బంది**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గర్భిణికి ప్రాణదాతలుగా నిలిచారు మండలం లోని గజసింగారం గ్రామానికి చెందిన సంపంగి హరీష అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. బాధిత మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే నొప్పులు తీవ్రమవ్వడంతో పరిస్థితి విషమంగా మారింది. పరిస్థితిని గమనించిన ఈఎంటి చెలిమెల సాయికృష్ణ, పైలట్ మనోజ్ కుమార్ సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్సు వాహనంలోనే ప్రసవం చేశారు. హరీష పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, అనంతరం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు ఆపత్కాలంలో సమయానికి స్పందించి పురుడు పోసిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు..

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం






**-రంగారెడ్డి జిల్లాలో జిల్లా స్థాయి ప్రత్యేక బృందాల కీలక నిర్ణయాలు**

రంగారెడ్డి జిల్లా, మే 01,(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా స్థాయి ప్రత్యేక బృందాల సమావేశం నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నకిలీ విత్తనాల రహిత రాష్ట్రం సాధన దిశగా ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, విత్తన సంస్థలు, రవాణా శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మూడు జిల్లా స్థాయి బృందాలు, ఆరు విభాగ స్థాయి బృందాలు, ఇరవై ఆరు మండల స్థాయి బృందాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం నాలుగు వందల డెబ్బై నాలుగు చిల్లర విత్తన దుకాణాలు, తొమ్మిది విత్తన శుద్ధి కేంద్రాలు, రెండు వందల ఇరవై నాలుగు అనుమతి పొందిన విత్తన నిల్వదారులు ఉన్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి పంటలలో నకిలీ విత్తనాల సమస్య అధికంగా ఉండటంతో సీజన్ మొత్తం కఠిన తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. అనుమతి లేని సంస్థలు తయారు చేసినవి, అక్రమంగా విక్రయించబడినవి, సరైన వివరాలు లేని ప్యాకెట్లు, గడువు ముగిసినవి, తక్కువ నాణ్యత గల విత్తనాలను నకిలీ విత్తనాలుగా నిర్వచించారు. ఈ సమస్యను అరికట్టేందుకు ప్రత్యేక బృందాల ద్వారా నిరంతర తనిఖీలు, విత్తనాల నమూనాల సేకరణ, పరీక్షలు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా చేపట్టనున్నారు. నిందితులపై మోసం, నిత్యావసర వస్తువుల నియంత్రణ చట్టం, విత్తనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రైతులకు అవగాహన కల్పించేందుకు అనుమతి ఉన్న దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అనధికారిక విక్రేతల వద్ద కొనరాదని సూచించారు. రైతు వేదికల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రత్యేక పత్తి విత్తనాలపై కూడా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించని జన్యు మార్పిడి విత్తనాలు కావడంతో వాటి సాగు చట్టవిరుద్ధమని, పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హమని హెచ్చరించారు. హానికర రసాయనాల వినియోగం ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రమాదకరమని అధికారులు పేర్కొన్నారు. నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలతో పాటు రైతుల సహకారం కూడా అత్యవసరమని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు..

# బండారి చరణ్ కుమార్ కు దళిత రత్న



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1.

రుద్రూర్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త బండారి చరణ్ కు దళిత రత్న అవార్డు ను అందజేసిన వాగ్గేయ కారుడు,ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న చరణ్ గతంలో అనేక మందికి వివిధ కారణాలతో హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి సామాజిక మాధ్యమాల ద్వారా డబ్బును పోగు చేసి ఆర్థిక సాయాన్ని అందించడానికి కృషి చేశారు...కరోనా సమయంలో దాతల సహకారంతో కరోనా బాధితులకు రేషన్ కిట్ల పంపిణీ చేశారు..ఇలా అనేక సామాజిక సేవలు చేస్తుండడం ప్రభుత్వం ఆయనకు దళిత రత్న అవార్డు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా బండారి చరణ్ మాట్లాడుతూ.... దళిత రత్న అవార్డు అందించడంతో మరింత బాధ్యత పెరిగింది అని,నా శక్తి మేరకు సమాజానికి మంచి చేసే ప్రయత్నం చేస్తానని అన్నారు.అవార్డ్ ఎంపికకు కృషి చేసిన కేంద్ర గిద్దంగుల ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంగమ్ ఉభయతెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి పరిమి కోటేశ్వరరావు, ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ యన్. ఈశ్వర్ న్యాయవాది, కో కన్వినర్ నీరడి రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మాలతీ

-రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 01

చిన్నశంకరంపేట మండలం పరిధిలోని పలు గ్రామాల్లో తాహ సిల్దార్ మాలతి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి లోటు పోట్లు లేకుండా తగు చర్యలు తీసుకుంటానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఆకుల సంతోష నవీన్ కుమార్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఐకెపిసిసి శేఖర్, కొంగరి లక్ష్మీ, నరసమ్మ, రైతులు పాల్గొన్నారు.ం


## నేడు షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గంలో పర్యటన

కామారెడ్డి ,మే 01, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్కనూరు కామారెడ్డి పట్టణాల లో శనివారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పర్యటించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు బిక్కనూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాల ప్రవేశాలు లో పాల్గొంటారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం పట్టణంలో జరిగే పార్టీ కార్యక్రమాలలో షబ్బీర్ అలీ పాల్గొంటారని కామారెడ్డి లోని ఆయన కార్యాలయం ప్రతినిధి తెలిపారు. కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘోరం: శంషాబాద్ ORR పై కార్-లారీ ఢీ ఒకే కుటుంబానికి చెందిన 6 మంది మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్ (ORR) ఎగ్జిట్--16 వద్ద శుక్రవారం (మే 1, 2026) మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచెత్తింది. మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో ఆగి ఉన్న లారీని అతివేగంతో వస్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.తాజా సమాచారం ప్రకారం ఈ ప్రమాదంలో మొత్తం 6 మంది ప్రాణాలు కోల్పోయారు, వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మృతులందరూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒకే కుటుంబ సభ్యులుగా పోలీసులు గుర్తించారు. వారు యాదగిరిగుట్టలో దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద తీవ్రత అంతగా ఉండటంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జయి లారీ కిందకు దూసుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను బయటకు తీసి సమీప ఆసుపత్రులకు తరలించారు.ప్రాథమిక విచారణలో అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. అలాగే రోడ్డుపై ఆగి ఉన్న లారీకి తగిన హెచ్చరిక సూచనలు లేకపోవడం కూడా ప్రమాదానికి దారితీసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో ORRపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. హైవేలపై వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# గూడూరులో ఘనంగా మేడే ఉత్సవాలు






-ఎం సి పి ఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి మే 01. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరులో ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో, ఘనంగా మేడే ఉత్సవాలు 140వ, ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా, గూడూరు బస్టాండ్ సెంటర్, శివాలయం వీధి, చెంద్రుగూడెం, ఏపూర్, మచర్ల, గ్రామాలలో ఎంసీపీఐ. (యు) జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో పానుగంటి నర్సయ్య, ఎంసీపీ ఐ (యు) కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి దగ్గ ప్రతిఫలం ఇవ్వాలని, పని ప్రదేశం లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, పెట్టుబడి దారులశ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడిన రోజునే, మేడే 1886 లో మే 1న చికాగో నగరంలో జరిగిన ఆందోళనలో, 8 మంది కార్మిక నాయకులు అమరులైన్నారని, ఆ రోజు గుర్తుగా ప్రతి యేటా ప్రపంచం మొత్తం మేడేను కార్మికులు జరుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. అపోరాట ఫలితంగా ఎనిమిది గంటల పనిదినం అమలు ఐన, దాన్ని మనదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికుల పై మరింత పని భారాన్ని పెంచడం, ప్రశ్నించే హక్కును నిరసన తెలిపే హక్కును కలరాస్తున్న సందర్భంగా, భారతదేశ కార్మికులు ఐక్యమై నాల్గు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి నూకల ఉపేందర్, పార్టీ గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి, జిల్లా మండల నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చి రామయ్య, బానోత్ లాలు, అరకాల స్వామి, బానోతు చెందు, తాడేం నర్సయ్య, బండారి సత్యం, బానోతు వాల్య, రేఖ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఉచిత వాలీబాల్ & హ్యాండ్ బాల్ శిక్షణా శిబిరం ప్రారంభం





మిర్యాలగూడ ప్రతినిధి//మే 1:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూకల చారిటబుల్ ట్రస్ట్ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఉచిత వాలీబాల్ మరియు హ్యాండ్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఈ శిక్షణా శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా ఇటువంటి ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకొని శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. క్రీడలు క్రమశిక్షణకు మరియు నాయకత్వ లక్షణాలకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. వేదిక గౌట్ జూనియర్ కళాశాల మైదానం మిర్యాలగూడ శిక్షణ సమయం ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు. కాలపరిమితి: మే 01, 2026 నుండి మే 31, 2026 వరకు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. నూకల వేణుగోపాల్ రెడ్డి క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. చివరగా, యువతకు ఇటువంటి వేదికను కల్పించిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ లు నాగరాజు గడగోజు అశోక్ చారి మనోహర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

-ఏఐటియుసి ,సిపిఐ ఆధ్వర్యంలో...

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1.



పోతంగల్ మండలంలోని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్ హంగర్గ ఫారం నందు మే డే జెండాను ఆవిష్కరించారు. విచ్చేసిన కార్మిక కర్షక వర్గాల వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు .చికాగో కార్మికుల అమరవీరుల స్ఫూర్తితో కార్మికులందరం కలిసి ఈ జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో అతి ముఖ్యమైన 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వ్యాపార వర్గాలకై పెట్టుబడిదారుల కు అనుకూలంగా నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందనీ గుర్తు చేశారు. ఈ కోడ్ కార్మికులకు 8 గంటల పనిని 12 గంటలకు పెంచాలని యోచనలో మోడీ ప్రభుత్వం చేస్తుంది కాబట్టి వాటిని తక్షణమే విరమించాలన్నారు. మేడే వేడుకలు సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్మికుల కర్షకుల బలోపేతనం చేయుటకు కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. డిమాండ్లు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేస్తూ 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటీ బోనస్ చట్టాలపై ఉన్న సీలింగ్లను ఎత్తివేయాలని పిఎఫ్ నిధుల నుండి అదాన్ని తీసుకున్న 36 వేల కోట్లు డబ్బును వడ్డీతో సహా వసూలు చేయాలని లేదా క్రిమినల్ కేసులు పెట్టాలని హమాలి ఆటో ట్రాన్స్పోర్ట్ అసంఘటిత కార్మికులకు సమగ్ర సమీక్ష బోర్డు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు సహజ మరణం కు 5 లక్షలు ఇవ్వాలని ప్రమాదవశాస్తు ఏమైనా జరుగుతే 10 లక్షలు ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన లేబర్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 10000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కాంటాక్ట్ లేబర్ విధానాలను రద్దుచేసి పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో కలపాలని గ్యాస్ డిజైన్ పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని కాంటాక్ట్ అట్ స్పోర్టింగ్ స్కీమ్ వర్కర్లకు నెలకు 26 వేల జీతం చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని బ్యాంకుల విలీనాన్ని ఆపాలి గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ నిధుల నుంచి నేరుగా 26 వేల జీతం చెల్లించాలని ఎన్హెచ్ఎఫ్ స్కీమ్ 2వ ఏఎన్ఎం లను వెంటనే పర్మినెంట్ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలను కల్పించాలని రోజుకు 1000 రూపాయలు దిన కూలిగా చెల్లించాలని ఏఐటీయూసీ సిపిఐ మేడే సందర్భంగా విన్నవించడం జరుగుతుంది తక్షణమే దీనికి ప్రభుత్వాలు స్పందించి డిమాండ్లను నెరవేర్చగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మే



మే డే కార్మికుల దినోత్సవం సందర్భముగా ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ ఆధ్వర్యంలో మెదక్ సర్కిల్ ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ముందు జెండా ఎగరవేసారు. ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింగం నాగరాజు యేసయ్య కనకయ్య మాట్లాడుతూ అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.కనకయ్య సంతోష్ స్వామి పరమేష్ రాజేశ్వర్ రాములు ప్రదీప్ శ్రీను యూనియన్ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.